Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

APTEL:2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 243 | Price : 3/- | Pages : 4 | Thirupati - Chittoor

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :243 | శనివారం 30 ఆగస్టు 2025 | వెల : 3 | పేజీలు : 4



స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి సెల్ : 9440815774




## సెప్టెంబరు 18 నుంచి అసెంబ్లీ సమావేశాలు

- స్పీకర్ అయ్యన్నపాత్రుడు
- సెప్టెంబరు 14, 15 తేదీల్లో మహిళా ఎమ్మెల్యేలకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు
- దేశంలోని అన్ని రాష్ట్రాల పరిధిలో ఉన్న వివిధ పార్టీలకు చెందిన సుమారు 300 మంది మహిళా ఎమ్మెల్యేలు సదస్సుకు హాజరు
- ఈ కార్యక్రమానికి తొలిరోజు సీఎం చంద్రబాబు, లోక్‌సభ స్పీకర్ హాజరవుతారని, ముగింపు రోజున గవర్నర్ హాజరుకానున్నారు


## రాయలసీమను రాళ్ల సీమ కానివ్వను..
# రతనాల సీమ చేస్తా

- ప్రపంచంలో ఉన్న టెక్నాలజీనంతా కుప్పంకు తెస్తా
- సీమకు నీళ్లు తెచ్చేందుకు సంకల్పం తీసుకున్న ఏకైక నాయకుడు ఎన్టీఆర్
- కుప్పం నుంచి ఏడు సార్లు గెలిపించిన ప్రజలను మరచిపోను
- అబద్దాల చెప్పడంలో వైసీపీ దిట్ట
- పరమసముద్రంలో బహిరంగ సభలో కుప్పం ప్రజలను ఉద్దేశించి ప్రసగించిన సీఎం చంద్రబాబు




**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, కుప్పం**

రాయలసీమను రాళ్ల సీమ కానివ్వనని.. రతనాల సీమ చేస్తానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. కృష్ణా జలాలను 738 కిలో మీటర్ల మేర కాలువలద్వారా కుప్పం పరమసముద్రానికి తెచ్చారు. ఈ సందర్భంగా శనివారం అక్కడ జలహారతి ఇచ్చే కార్యక్రమంలో సీఎం పాల్గొని రైతులతో ముట్టడించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ.. ధవళేశ్వరం, ప్రకాశం బ్యారేజీల నిర్మాణంతో గోదావరి, కష్ణా, గుంటూరు జిల్లాల పరిస్థితి మారింది. అందుకే శతాబ్దాలు గడిచినా... కాటన్ దొరను గోదావరి ప్రజలు ఇంకా మరువలేదు. అలాగే రాయలసీమకు నీళ్లు తెచ్చేందుకు సంకల్పం తీసుకున్న ఏకైక నాయకుడు ఎన్టీఆర్. పశువులను కాపాడుకోవడానికి రైళ్లల్లో నీళ్లు తెప్పించాల్సిన దారుణమైన కరవు రాయలసీమలో ఉండేది.. అప్పుడే చాలా బాధపడ్డాను.. ఈ పరిస్థితి మార్చాలనుకున్నా. అందుకే 1999లో హంద్రీ%-%నీవాకు శంకుస్థాపన చేశాను. శ్రీశైలం మల్లన్న దగ్గరున్న జలాలను కుప్పం మల్లన్న వద్దకు చేర్చాం. 2014%-%19 మధ్య కాలంలో రాయలసీమ ప్రాజెక్టుల కోసం రూ.12,500 కోట్లు ఖర్చు పెట్టాం. 2019%-%24 మధ్య కాలంలో సీమ ప్రాజెక్టుల కోసం రూ. 2000 కోట్లు కూడా ఖర్చు పెట్టలేదు. సెట్టింగులు వేశారు.. - మిగతా2లో



## శాశ్వత మిత్రులు.. శత్రువులు ఉండరు

- ఆ దేశానికి ఉపయోగపడే శాశ్వత ప్రయోజనాలే ఉంటాయి
- "ప్రపంచం వేగంగా మారుతోంది
- అదే సమయంలో కొత్త సవాళ్లు పుట్టుకొస్తున్నాయి
- మహమ్మారులు, ఉగ్రవాదం, ప్రాంతీయ ఘర్షణలు వంటి వాటితో ఈ శతాబ్దం అత్యంత సవాలుతో కూడి ఉంది
- మోదీ చైనా పర్యటన వేళ రాజ్‌నాథ్ కీలక వ్యాఖ్యలు



## ఉక్రెయిన్ యుద్ధానికి ఇండియా కారణం కాదు

- అమెరికా యూదు కమిటీ
- రష్యా, ఉక్రెయిన్ యుద్ధానికి ఇండియా కారణం కాదు
- భారత్, అమెరికా మధ్య బంధాన్ని మళ్లీ బలోపేతం చేయాలని
- రష్యా నుంచి ఇంధనం కొనుగోలు చేయడం వల్ల పుతిన్‌కు ఇండియా నిధులు ఇచ్చినట్లు అవుతోంది



## జపాన్‌తో భారత్ భారీ ఒప్పందాలు

- రాబోయే పదేళ్లలో భారత్‌లోకి ఏకంగా 10 ట్రిలియన్ల ప్రైవేట్ పెట్టుబడులకు జపాన్ కట్టుబడి ఉండటం అత్యంత ముఖ్యమైన ప్రకటనలలో ఒకటి
- ఈ పర్యటన భారత్-జపాన్ సంబంధాల తదుపరి దశాబ్దాన్ని రూపొందించే మైలురాయి ఫలితాలకు మార్గం సుగమం
- ఇండియా-జపాన్ జాయింట్ విజన్ ఫర్ ది నెక్స్ట్ డికేడ్. ఇది ఆర్థిక వృద్ధి, భద్రత, సాంకేతికత, ఆవిష్కరణ, ఆరోగ్యం, స్థిరత్వం, చలనశీలత, ప్రజల మధ్య మార్పిడి వంటి కీలక రంగాలను కవర్ చేసే రోడ్ మ్యాప్‌గా చెప్పవచ్చు.

## ఈ కూటమి చాలా కాలం ఉండాలి



- సినిమా నటుల్లోనూ రగిలే అగ్నిగుండాలు ఉంటాయి: డిప్యూటీ సీఎం పవన్
- సినిమాల కంటే జనసేన పార్టీపైనే ఎక్కువ దృష్టిపెట్టా
- మన మహిళలు పేరంటాలకూ వెళ్తారు.. పోరాటాలూ చేయాలి
- ఎన్ని కష్టాలు వచ్చినా తట్టుకుని నిలబడ్డాం కాబట్టే ప్రజలకు మేలు చేస్తున్నాం
- ప్రజలు బాగుండాలని కోరుకుంటాం..
- ఏ సిద్ధాంతాలు, నిబద్ధతతో వచ్చామో ఇప్పటికే అలాగే ఉన్నాం

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విశాఖపట్నం**

సగటు మనిషి కోపం నుంచి పుట్టిందే జనసేన అని ఆ పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. విశాఖలో నిర్వహించిన 'సేనతో సేనాని' సభలో ఆయన మాట్లాడారు. ఈ 11 ఏళ్ల ప్రయాణంలో కుటుంబం, సినిమాల కంటే జనసేన పార్టీపైనే ఎక్కువ దృష్టిపెట్టానని తెలిపారు. అందుకే వందశాతం స్ట్రైక్ రేట్‌తో దేశంలోనే చరిత్ర సృష్టించామన్నారు. తగిలిన ఎదురు దెబ్బలు మరింత రాటుదేల్చాయి.. ఎన్ని కష్టాలు వచ్చినా తట్టుకుని నిలబడ్డాం కాబట్టే ప్రజలకు మేలు చేస్తున్నామని తెలిపారు. వీరమహిళల సేవలను ఎప్పటికీ మరచిపోలేమన్నారు. ఏ సిద్ధాంతాలు, నిబద్ధతతో వచ్చామో ఇప్పటికే అలాగే ఉన్నామని చెప్పారు. ఇతర రాష్ట్రాల నుంచి సభకు వచ్చిన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. "కులం, కుటుంబం, రాష్ట్రం, ప్రాంతం కోసం పెట్టిన పార్టీ కాదు మనది. ఉద్ధానం కిడ్నీ బాధితుల - మిగతా2లో



## సభలో అంతరాయాలతో ఎంపీలకే నష్టం.. ప్రభుత్వానికి కాదు

- పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు
- చర్చల్లో పాల్గొనాలని తమ నాయకులపై ఆ పార్టీల ఎంపీలు ఒత్తిడి తేవాలి
- అంతరాయాలకు పాల్పడితే చివరకు అది పార్లమెంటు సభ్యులకే నష్టం కలిగిస్తుంది
- అంతరాయం కలిగించాలంటూ నేతలు ఇచ్చే ఆదేశాలను అడ్డుకోవాలి

## క్రెడిట్ కొట్టేయగల సమర్థుడు చంద్రబాబు

- కుప్పానికి, రాయలసీమకు నీళ్లు ఇవ్వాలనే ఆలోచన చంద్రబాబుకి ఏనాడూ రాలేదు
- ఆయన ఆడే నాటకాలు, మోసాలు జనాలకు బాగా తెలుసు
- వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు
- పోలవరం పనులు సరైన, సక్రమమైన పద్ధతుల్లో జరగడం



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, గుంటూరు**

కుప్పానికి, రాయలసీమకు నీళ్లు ఇవ్వాలనే ఆలోచన చంద్రబాబుకి ఏనాడూ రాలేదని.. ఆయన ఆడే నాటకాలు, మోసాలు జనాలకు బాగా తెలుసుని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. శనివారం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్రకార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. సొమ్మొకడిది.. సోకొకడిది అన్నట్లు ఉంది చంద్రబాబు వ్యవహారం. పని చేసేది ఒకరు.. క్రెడిట్ పొందేది మరొకరు. క్రెడిట్‌ను దొంగిలించగలిగిన సమర్థుడు చంద్రబాబు ఆరితేరారు. కుప్పానికి మొన్న నీళ్లు ఇచ్చానని చంద్రబాబు చెబుతున్నారు. కానీ, 1989 - మిగతా2లో



## మాజీ ఎమ్మెల్యే పెన్షన్‌కు అప్లై చేసుకున్న జగదీప్ ధన్‌ఖడ్

మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశమైంది

ధనఖడ్ గతంలో రాజస్థాన్ అసెంబ్లీకి ఎన్నికైన విషయం తెలిసిందే.

రాజస్థాన్ మాజీ ఎమ్మెల్యేకు రూ.35వేల పెన్షన్ వస్తుంది.

## సింహాచలం, అన్నవరంలో టెంపుల్ టూరిజం అభివృద్ధి చేస్తాం



- కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్నాం
- "విశాఖపట్నంలో పెద్ద హోటల్స్ వస్తున్నాయి
- ఇక్కడి పర్యాటక ప్రాంతాలను అప్‌గ్రేడ్ చేస్తాం
- ఇప్పటికే విశాఖలో డబుల్ డెక్కర్ బస్ సేవలు మొదలు పెట్టాం

# ఈ కూటమి చాలా కాలం ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

సమస్యలు పరిష్కరించాం. ఏజెన్సీలో డోలీ మోతలు చూసి నా హృదయం ద్రవించింది. ప్రజల కష్టాలు పరిష్కరించినప్పుడు నా నిర్ణయం సరైందే అనిపించింది. పదేళ్లపాటు నన్ను నేను పరీక్షించుకుని పార్టీ పెట్టా. చిన్న సమస్యలు వచ్చాయని అనేకమంది పారిపోయారు. ఐడియాలజీ ఉన్నవారే ఇప్పటికీ నాతో నడుస్తున్నారు. ఏ భావన, ఆలోచన లేకుండానే పార్టీలు పెట్టేస్తామా? నిస్వార్థంగా పనిచేస్తున్నాం.. మంచి ఫలితాలే వస్తున్నాయి. 2019–24 మధ్య మనల్ని అనేక రకాల బాధలు పెట్టారు. అయినా ప్రధాని, హోంమంత్రిని సాయం అడగలేదు. ఆనాడు కేంద్ర పెద్దల సాయం అడిగేకంటే పార్టీ మూసుకోవడం మంచిదనుకున్నా.

మన మహిళలు పేరంటాలకూ వెళ్లాలి.. పోరాటాలూ చేయాలి. ప్రజలు బాగుండాలని కోరుకుంటాం.. ఎంతవరకైనా వెళ్తాం. జనసేన భవిష్యత్తును ప్రజలు చూశారు. సినిమా నటుల లోపల కూడా రగిలే అగ్నిగుండాలు ఉంటాయి. కమ్యూనిస్టు, సోషలిస్టు అనే చైనా, రష్యా రాజకీయాల్లో అనేక మార్పులు వచ్చాయి. ఇస్లామిక్ సిద్ధాంతాలు పాటించే అరబ్ దేశాల్లోని మహిళలకు డ్రైవింగ్ హక్కులు కూడా వచ్చాయి. మనుషులు, సిద్ధాంతాలకు కాలగమనంలో మార్పులు తథ్యం. నేను విప్లవ పంథాలోకి వెళ్లలేదు.. తుపాకులు పట్టుకోలేదు. ప్రజాస్వామ్య సమాజాల్లో హింసావాదంతో ఏమీ సాధించలేం. దసరా తర్వాత త్రిశూల్ కార్యక్రమం ప్రారంభిస్తున్నాం. ప్రతి క్రియాశీల సభ్యుడు.. పార్టీ సెంట్రల్ కమిటీ నేతలతో అనుసంధానం అయ్యేలా కమిటీ వేస్తాం. రాజకీయాలంటే.. వ్యాపారం, డబ్బు సంపాదించడం కాదు" అని పవన్ కల్యాణ్ అన్నారు.

**సగటు మనిషి కోపం నుంచే జనసేన పుట్టింది**

'కులం, కుటుంబం, రాష్ట్రం, ప్రాంతం కోసం పెట్టిన పార్టీ కాదు మనది. ఉద్దానం కిడ్నీ బాధితుల సమస్యలు పరిష్కరించాం. ఏజెన్సీలో డోలీ మోతలు చూసి నా హృదయం ద్రవించింది. ప్రజల కష్టాలు పరిష్కరించినప్పుడు నా నిర్ణయం సరైందే అనిపించింది. 2019–24 మధ్య మనల్ని అనేక రకాల బాధలు పెట్టారు. అయినా ప్రధాని, హోంమంత్రిని సాయం అడగలేదు. ఆనాడు కేంద్ర పెద్దల సాయం అడిగేకంటే పార్టీ మూసుకోవడం మంచిదనుకున్నా.' అని పవన్ కళ్యాణ్ తన సేనని ఉద్దేశించి మాట్లాడారు.

'సేనతో సేనాని' పేరిట జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశాల్లో భాగంగా నేడు విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు ప్రాంగణం(ఇందిరా ప్రియదర్శిని స్టేడియం) లో జరుగుతున్న బహిరంగ సభలో పవన్ పార్టీ జనసైనికుల్ని ఉద్దేశించి ప్రసంగించారు. నాయకుడు అనేవాడు కిందనుంచే రావాలని పవన్ ఈ సందర్భంగా అన్నారు. నిస్వార్థంగా పనిచేస్తున్నాం, మంచి ఫలితాలే వస్తున్నాయని పవన్ తెలిపారు. 'నోవాటెల్ హోటల్ లో అక్రమ అరెస్టులు చేశారు. కేంద్రానికి ఒక్క ఫోన్ కూడా చేయలేదు. సహాయం అడిగితే.. నేను పార్టీ మూసుకొని వెళ్లాల్సిందే. నేను, వీర సైనికులు ఎదురొడ్డి నిలబడ్డాం. జనసేన బలోపేతానికి రానున్న రోజుల్లో మెంబర్‌షిప్ , లీడర్ షిప్‌తో ముందుకు వెళ్తాం. నాయకులు కింద నుంచి రావాలి. త్రిశూల్ ప్రోగ్రాం దసరా తర్వాత ప్రారంభిస్తాం.'అని పవన్ చెప్పారు.

**ఈ కూటమి చాలా కాలం ఉండాలి..**

2030 నాటికి అనేకమంది బలమైన నాయకులను తయారు చేస్తాని పవన్ కల్యాణ్ తెలిపారు. "క్షేత్ర స్థాయిలో ఉండే వీర మహిళలకు 33శాతం పదవులు ఇస్తాం. క్రమశిక్షణ, అంకితభావం, స్థిరత్వం.. ఇవే మిమ్మల్ని ముందుకు తీసుకెళతాయి. పార్టీ క్రియాశీల సభ్యులకు ప్రమాదబీమా కల్పిస్తున్నాం. కార్యకర్తలకు భద్రత, సంక్షేమం, గౌరవం దిశగా ఆలోచన చేస్తున్నాం. సభ్యత్వం తీసుకున్నాక అనేక విభాగాల్లో ఎదిగేలా ప్రోత్సహిస్తాం. మీరు నిలబడడానికి సిద్ధంగా ఉంటే నడిపించడానికి సిద్ధంగా ఉన్నా. జనసైనికులు దశాబ్దకాలం నాకు ఇవ్వండి నాయకులుగా మారుస్తా. రాష్ట్రానికి 15 ఏళ్ల పాటు బలమైన రాజకీయ స్థిరత్వం కావాలి. ఈ కూటమి చాలా కాలం ఉండాలి. చిన్నపాటి సమస్యలు ఉంటే మాట్లాడుకుని సరిద్దుకుందాం. మనం బలహీనపడితే మళ్లీ అరాచకపాలన వస్తుంది" అని పవన్ అన్నారు.

# రాయలసీమకు నీళ్లు వస్తే వైసీపీకి జీర్ణం కాదు

- నాటకాలు ఆడడం వైసీపీకి అలవాటు... నీళ్లు తేవడం ఎన్డీఏకు అలవాటు
- కుప్పానికి రెండేళ్ల ముందే కృష్ణా పుష్కరాలు
- కృష్ణమ్మను కుప్పానికి తెచ్చాను... మాట నిలబెట్టుకున్నాను
- రప్పా రప్పా రాజకీయాలంటే ఏంటో... పులివెందుల ప్రజలు వైసీపీకి చూపారు
- పోలవరం–బనకచర్లతో కరవు శాశ్వతంగా దూరం
- నదుల అనుసంధానంతో కలిగే లాభాలను తెలంగాణ నేతలు అర్థం చేసుకోవాలి
- స్త్రీ శక్తితో ఆటో డ్రైవర్లకు ఇబ్బంది ఉండదు... వారినీ ఆదుకుంటాం
- 8 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన కుప్పం ప్రజల రుణం తీర్చుకుంటా
- కుప్పం బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- పరమసముద్రం చెరువు వద్ద కృష్ణమ్మకు సీఎం జలహారతి
- 2014–19 మధ్య కాలం నాటి అసెంబ్లీలో జరిగిన చర్చ వీడియోను సభలో ప్రదర్శించిన సీఎం చంద్రబాబు





**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్ ,ఆగస్టు 29:** "రాయలసీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్ సిద్ధం చేసుకున్నాం... అన్ని రంగాల్లోనూ సీమను అభివృద్ధి చేసేలా మా దగ్గర ప్రణాళికలున్నాయి. దీంట్లో భాగంగానే రాయలసీమకు హంద్రీ–నీవా కాల్వల విస్తరణ ద్వారా కుప్పం చిట్ట చివరి భూములకు నీటిని అందించాం. రాయలసీమకు నీళ్లు వస్తే వైసీపీకి జీర్ణం కాదు. వైసీపీకి నాటకాలు ఆడడం అలవాటు... ఎన్డీఏకు నీళ్లు తేవడం అలవాటు." అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శనివారం కుప్పం బ్రాంచ్ కెనాల్ వద్ద కృష్ణమ్మకు సీఎం చంద్రబాబు జలహారతి ఇచ్చారు. హంద్రీ–నీవా కాల్వల విస్తరణ ద్వారా కృష్ణా జాలాలు కుప్పం చివరి భూములకు చేరాయి. శ్రీశైలం నుంచి 738 కిలో మీటర్లు ప్రయాణించి కృష్ణమ్మ కుప్పానికి చేరుకుంది. దీంతో కుప్పం ప్రజల చిరకాల కోరిక నెరవేరింది. ఈ సందర్భంగా కుప్పంలో పర్యటించిన చంద్రబాబు తన నివాసం నుంచి కుప్పం బ్రాంచ్ కెనాల్ వద్దకు ఆర్టీసీ బస్సులో మహిళలు, రైతులతో కలిసి చేరుకుని జలహారతి ఇచ్చారు. సంప్రదాయ పద్దతిలో పంచెకట్టుకుని కృష్ణమ్మకు జలహారతి అందించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య కృష్ణమ్మకు పసుపు, కుంకమ సమర్పించి జలహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా పరమసముద్రంచెరువు సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'నన్ను 8 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించి ఆదరించిన నా కుప్పం నియోజకవర్గానికి కృష్ణా జలాలు తీసుకురావడంతో నా జన్మ ధన్యమైంది. నా సంకల్పం నెరవేరింది. నా ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. కృష్ణా పుష్కరాలు 2028లో వస్తుంటే కుప్పానికి మాత్రం రెండేళ్లు ముందే వచ్చాయి. కుప్పం ప్రజలు నన్ను ఇంటి బిడ్డగా ఆదరించారు. వారికి నేను ఏం చేసినా తక్కువే' అని చంద్రబాబు అన్నారు.

**ఎన్టీఆర్ సంకల్పాన్ని నెరవేర్చాం**

"ఆనాడు ధవళేశ్వరం, ప్రకాశం బ్యారేజ్ నిర్మాణంతో కాటన్ దొర... కృష్ణా, గోదావరి జిల్లాల పరిస్థితి మార్చేశాడు. అందుకే కాటన్ దొరను అక్కడి ప్రజలు ఆరాధిస్తారు. అలాగే ఎన్టీఆర్ కృష్ణా మిగులు జలాలు సీమకు తేవాలని సంకల్పం చేశారు. సీమను సస్యశ్యామలం చేయాలని కలలు కన్నారు. సీమలో పశువులను బతికించుకోవడానికి రైళ్లలో నీళ్లను తెప్పించిన పరిస్థితి నాడు ఉండేది. వేరుశనగ పంట వేస్తే కనీసం విత్తనాల ఖర్చు కూడా వచ్చేది కాదు. సీమలో ఇలాంటి పరిస్థితిని మార్చాలనే సంకల్పంతో 1999లో హంద్రినీవాను నేనే ప్రారంభించాను.' 2025 నాటికి పరమసముద్రానికి కృష్ణా జలాలు తెచ్చామని సీఎం చంద్రబాబు అన్నారు. 'శ్రీశైలం మల్లన్న పాదాల చెంత నుంచి కుప్పం మల్లన్న వద్దకు కృష్ణా జలాలను తెచ్చాం. గంగమ్మ కరుణించింది... కృష్ణమ్మ తరలి వచ్చింది. 2014–19 మధ్య సీమలో ఇరిగేషన్ ప్రాజెక్టులపై రూ.12,441 కోట్లు ఖర్చు పెట్టాం. వైసీపీ కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టింది. ఎన్నికల ముందు గేట్లతో సెట్టింగులు వేసి డ్రామాలాడారు. నీళ్లు కూడా బయట నుంచి తెచ్చి వదిలారు. వారు విమానం ఎక్కేలోగానే ఆ నీరు ఇంకిపోయింది. అబద్ధాలు చెప్పడంలో వైసీపీ దిట్ట. అసాధ్యాలు సుసాధ్యం చేయడంలో ఎన్డీఏ దిట్ట. నేను వెళ్లేలోగా నీరు ఇంకిపోతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రతి చెరువుకు నీరిచ్చే బాధ్యత నాది." అని సీఎం హామీ ఇచ్చారు.

**టీడీపీకి నీటి విలువ తెలుసు**



"నీటి విలువ తెలిసిన పార్టీ తెలుగుదేశం. వైసీపీ లాంటి పార్టీలకు నీటి విలువ, రైతు సమస్యలు ఎప్పటికీ తెలియవు. 100 రోజుల కార్యాచరణ లక్ష్యంతో రూ.3,850 కోట్లు మంజూరు చేశాం. కాల్వలు వెడల్పు చేశాం. నాలుగు నెలల్లో 40 టీఎంసీల నీరు తెచ్చాం. పది రిజర్వాయర్లను నింపాం. చెరువులను నింపుతున్నాం. సీమ జిల్లాల్లో 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందుతుంది. పరిశ్రమలకు కూడా నీరు లభిస్తుంది. వచ్చే ఏడాదికి చిత్తూరు చివరి భూములకు కూడా నీరందిస్తాం. పీలేరు, పుంగనూరు, చంద్రగిరి, పూతలపట్టు, చిత్తూరు, జీడీ నెల్లూరు నియోజకవర్గాల ప్రజలకు దీంతో ప్రయోజనం కలుగుతుంది. పోలవరం–బనకచర్ల ప్రాజెక్టు ద్వారా వంశధార–పెన్నా నదుల అనుసంధానం చేయవచ్చు. ఇదే జరిగితే రాయలసీమకే కాదు.. రెండు తెలుగు రాష్ట్రాలకు శాశ్వతంగా కరవు అనేదే ఉండదు. తెలంగాణ ప్రజలు, నేతలు కూడా నదుల అనుసంధానం వల్ల కలిగే ప్రయోజనాలను అర్థం చేసుకోవాలి. నా 45 ఏళ్ల రాజకీయ జీవితంలో నీటి నిర్వహణపైనే దృష్టి పెట్టాను. నీరు–మీరు, నీరు–చెట్టు, చెక్ డ్యాములు, సాగు నీటి సంఘాలు, వాటర్ షెడ్లు అంటూ నీటి నిర్వహణ కోసం ప్రయత్నించాను. పరుగెత్తే నీటిని నడిపించాలి... నడిచే నీటిని నిలపాలనే సూత్రంతో పనిచేశాను. కుప్పం సహా సీమలోని ప్రతి చెరువునూ నింపుతాం. చెరువులను నింపితే... వర్షాభావ పరిస్థితులు వచ్చినా తట్టుకోగలం" అని సీఎం అన్నారు.

**రాక్షసుల్లా అడ్డు పడుతున్నారు**

"రాష్ట్రాభివృద్ధికి యజ్ఞం చేస్తుంటే... కొందరు రాక్షసుల్లా అడుగడుగునా అడ్డుపడుతున్నారు. తప్పుడు ప్రచారాలతో ప్రతి మంచి పనికీ అడ్డంకులు సృష్టిస్తున్నారు. చేతనైతే అభివృద్ధి, సంక్షేమంలో పోటీ పడాలి. మొన్నటి ఎన్నికల్లో సీమ ప్రజలు 52 సీట్లకు గాను వాళ్లకు 7 ఎమ్మెల్యే సీట్లు ఇచ్చినా వారికి బుద్ధి రాలేదు. ప్రతిపక్షం అని చెప్పుకుంటున్న వైసీపీ విషవృక్షంలా తయారైంది. తన ఉనికి చాటుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. అయితే వారి కుట్రలకు కాలం చెల్లింది. ప్రజలు చైతన్యంతో కుట్రలు బద్దలు కొడుతున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి కుప్పంలో తెలుగుదేశాన్నే గెలిపిస్తున్నారు. ప్రశాంతంగా ఉన్న కుప్పంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలని ప్రయత్నించారు. రప్పా రప్పా రాజకీయం చేస్తామని బహిరంగంగానే ప్రకటిస్తున్నారు. పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల్లో రప్పా రప్పా రాజకీయం ఎలా ఉంటుందో... ప్రజలే వారికి చూపించారు. ఎన్ని అడ్డంకులు కల్పించినా... ఇబ్బందులు సృష్టించినా.. అభివృద్ధి చేస్తున్నాం.. సంక్షేమమూ చేపడుతున్నాం." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**ఆటో డ్రైవర్లకూ అండగా ఉంటాం**

"ఉచిత బస్సు ప్రయాణంతో ఆడబిడ్డలంతా సంతోషంగా ఉన్నారు. స్త్రీ శక్తితో ఆటో డ్రైవర్లు ఇబ్బంది పడకుండా చూస్తాం. వారిని కూడా ఆదుకుంటాం. ఆటో డ్రైవర్లకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేస్తాం. మెగా డీఎస్సీ ద్వారా టీచర్ల రిక్రూట్మెంట్ చేపడుతున్నాం. కుప్పం నుంచి కూడా 50 మంది టీచర్లు ఎంపికయ్యారు. కుప్పం నియోజకవర్గానికి ఒకప్పుడు టీచర్లే వచ్చే వారు కారు.. ట్రాన్సఫర్లు చేయించుకుని వెళ్లిపోయేవారు. కానీ ఇప్పుడు కుప్పం యువతీ, యువకులే టీచర్లయ్యారు. తల్లికి వందనం అందరికీ ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులను ఆదుకుంటున్నాం. అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశాం. పెన్షన్లు ఇస్తున్నాం. దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ఇలా ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ పాలన చేస్తున్నాం. కుప్పానికి 12 పరిశ్రమలు వచ్చాయి.

రూ.3908 కోట్లు పెట్టుబడులు, 15600 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు, 26581 మందికి పరోక్ష ఉపాధి లభిస్తుంది. ఐ–ఫోన్ ఛాసిస్ ఉత్పత్తి చేసేలా హిందాల్కో సంస్థ యూనిట్టును ప్రారంభించబోతోంది. కుప్పాన్ని ఇతర రాష్ట్రాలకు కనెక్ట్ చేస్తూ పెద్ద ఎత్తున రహదారుల నిర్మాణం జరుగుతోంది. ప్రపంచంలోని టెక్నాలజీనంతా కుప్పానికి తెస్తాను." అని చంద్రబాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మల, చిత్తూరు జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

**కుప్పంలో సీఎం పర్యటన సైడ్ లెట్స్**

చంద్రబాబు జలహారతి ఇస్తున్న సమయంలోనే కుప్పంలోని మొత్తం 60కు పైగా ప్రాంతాల్లో జలహారతులు కుప్పం ప్రజలు ఇచ్చారు. కుప్పంలోని తన నివాసం నుంచి ఆర్టీసీ బస్సులో ముఖ్యమంత్రి ప్రయాణించారు.

మహళలు, రైతులతో కలిసి స్త్రీ శక్తి బస్సులో సీఎం వెళ్లారు. కుప్పం బ్రాంచ్ కెనాల్ వరకు మహిళలు, రైతులతో సంభాషిస్తూ బస్సులో సీఎం ప్రయాణించారు. స్త్రీ శక్తి పేరుతో అందిస్తున్న ఉచిత బస్సు సదుపాయం ఎలా ఉందని మహిళలను అడిగిన చంద్రబాబు.... తాము ఎక్కడికి వెళ్లినా ఇబ్బంది లేకుండా... ఫ్రీ బస్సులో వెళ్తున్నామని మహిళలు చెప్పారు. హంద్రీ–నీవా నీళ్లు తొలిసారి కుప్పానికి వచ్చాయి.. కాల్వల్లో నీళ్లు చూశారా..? చెరువులు నిండాయా అంటూ చంద్రబాబు ఆరా తీశారు. తొలిసారి కుప్పానికి కృష్ణమ్మ వచ్చిందని... చాలా సంతోషంగా ఉందని రైతులు, మహిళలు చెప్పారు. ఇక సభకు హాజరయ్యే ముందు బోటులో పరమ సముద్రం చెరువులోకి వెళ్లి చెరువును పరిశీలించారు. ఇక సభలో 2014–19 మధ్య అసెంబ్లీలో సాగునీటి రంగంపై జరిగిన చర్చ వీడియోను సీఎం చంద్రబాబు ప్రదర్శించారు. నాడు ప్రతి నియోజకవర్గానికి నీళ్లిస్తామని సభలో చంద్రబాబు ప్రకటించిన వీడియోను పొందుపరిచారు. జగన్ అడ్డంగా పడుకున్నా... నీళ్లిచ్చి తీరతామంటూ నాడు సభలో నాడు చంద్రబాబు స్పష్టం చేస్తూ ప్రకటన వీడియో చూసిన సభికులు చప్పట్లతో సభా ప్రాంగణాన్ని మార్మోగించారు. ఈ సందర్భంగా వైసీపీ తీరును సభలో సీఎం ఎండగట్టారు. పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను తరలించి.. కృష్ణా జలాలను సీమకు తీసుకువచ్చే ప్రయత్నం చేశామని నాడు సభలో జరిగిన చర్చను చంద్రబాబు వివరించారు. పట్టిసీమకు అడ్డుపడే ప్రయత్నం చేశారని వైసీపీ తీరును చంద్రబాబు దుయ్యబట్టారు. 2019 మధ్య కాలంలో వైసీపీ ప్రభుత్వ నిర్వాకం వల్ల సీమకు నీరు చేరలేదని ముఖ్యమంత్రి వెల్లడించారు. కుప్పం బ్రాంచ్ కెనాల్ వద్ద ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ను ముఖ్యమంత్రి సందర్శించారు. రిజర్వాయర్లల్లో నీరు ఏ విధంగా నింపుతున్నాం.. ప్రవాహాలు వస్తున్న తీరును జనానికి అర్థమయ్యేలా సీసీ కెమెరాల ద్వారా లైవులో చూపించే ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. నీటి విలువ, ఇరిగేషన్ కోసం ఎంత ఖర్చు పెడుతున్నామనే అంశాలను, ఎన్ని రోజుల్లో నీటిని తరలించామనే విషయాలను వివరిస్తూ లైవ్ డెమానిస్ట్రేషన్ ఇవ్వాలని సీఎం సూచించారు. హంద్రీ–నీవా కాల్వ విస్తరణ పనుల పైలాన్ ను సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు.

## రాయలసీమను రాళ్ల సీమ కానివ్వను.. రతనాల సీమ చేస్తా

-మొదటిపేజీ తరువాయి

గేట్లు తెచ్చారు.. నీళ్లు కూడా బయట నుంచే తెచ్చి.. విడుదల చేసినట్టు మభ్య పెట్టారు. విమానం ఎక్కేలోగానే నాడు విడుదల చేసిన నీరు ఆవిరైపోయింది. అబద్దాల చెప్పడంలో వైసీపీ దిట్ట. అసాధ్యాన్ని సుసాధ్యం చేయడం ఎన్డీఏ వల్లే సాధ్యం. ఇప్పుడు కుప్పానికి నీళ్లు రాగానే జీర్ణించుకోలేకపోతున్నారు. బయట నుంచి నీళ్లు తెచ్చి మభ్యపెట్టడం వైసీపీకి అలవాటు. చెరువులను నీళ్లతో నింపడం మాకు అలవాటు. కుప్పం నుంచి నన్ను 8 సార్లు గెలిపించారు. పార్టీ స్థాపించినప్పటి నుంచి టీడీపీనే కుప్పం ప్రజలు గెలిపించారు.. మీ రుణం తీర్చుకుంటాను. కుప్పంలో నూటికి 80 శాతం ఓట్లు తెలుగుదేశానివే. ప్రశాంతంగా ఉండే కుప్పంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించారు. కుప్పంలో రప్పా రప్పా రాజకీయం చేయాలనుకున్నారు. కానీ పులివెందుల, ఒంటిమిట్టలో రప్పారప్పా రాజకీయం అంటే ఏమిటో అక్కడి ప్రజలు చూపించారు. కుప్పంలోని అన్ని చెరువులను నింపుతున్నాం. ప్రభుత్వం తీసుకున్న చర్యలతో పరమసముద్రం చెరువు నిజమైన సముద్రంలా కన్పిస్తోంది. హంద్రీ%–%నీవా ద్వారా 6 లక్షల ఎకరాలకు నీరందించగలం అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## క్రెడిట్ కొట్టేయగల సమర్థుడు చంద్రబాబు

-మొదటిపేజీ తరువాయి

నుంచి ఆయనే అక్కడ పోటీ చేస్తున్నారు. కుప్పానికి 2024 ఫిబ్రవరి 26న జగన్ నీళ్లు ఇచ్చారు. కానీ, చంద్రబాబు లైనింగ్ పేరిట సీఎం రమేష్ కంపెనీకి అప్పనంగా డబ్బులు ఇచ్చారు.. ప్రపంచంలోనే పోలవరం చాలా క్లిష్టమైన ప్రాజెక్టు. అలాంటి ప్రాజెక్టును చంద్రబాబు తన హయాంలో గాలికి వదిలేశారు. రెండు కాపర్‌డ్యామ్‌లను 2018లో ప్రారంభించారు. వాటి జీవిత కాలం మూడేళ్లు మాత్రమే. డయాఫ్రం వాల్ కొట్టుకుపోవడానికి చంద్రబాబే కారకుడు. ఆయన చేసిన పనికి అంతర్జాతీయ నిపుణులే తలలు పట్టుకున్నారు. పోలవరం నాశనం చేసింది ముమ్మాటికీ చంద్రబాబే.

పోలవరం ప్రాజెక్టుపై చంద్రబాబు, రామానాయుడు పచ్చి అబద్ధాలు చెబుతున్నారు

చంద్రబాబు, రామానాయుడు పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. ఆయన రామా నాయుడా? డ్రామా నాయుడా?. సరైన, సక్రమ పద్ధతుల్లో పోలవరం నిర్మాణం జరగడం లేదు. డయాఫ్రం వాల్ 1.5 మీటర్ల వెడల్పు ఉండాలి. రాక్ తగిలే వరకు డయాఫ్రం వాల్ వేయాలి. కానీ, చంద్రబాబు నాయకత్వంలో 0.9 మీటర్లు మాత్రమే వేస్తున్నారు. కమీషన్ల కోసం చంద్రబాబు కక్కుర్తి పడుతున్నారు. పోలవరం ప్రాజెక్టుపై అనుమానాలకు ప్రధాన కారకుడు చంద్రబాబు. ఆయన అంతర్జాతీయ నిపుణుల సలహాలు కూడా వినడం లేదు. పోలవరం ప్రాజెక్టుపై మేం చర్చకు సిద్ధం.. ఇది సవాల్ కాదు చర్చకు రావాలని చంద్రబాబును రిక్వెస్ట్ చేస్తున్నా" అని అంబటి అన్నారు.

## సెప్టెంబరు 18 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు



**నర్సీపట్నం:** తిరుపతిలో సెప్టెంబరు 14, 15 తేదీల్లో మహిళా ఎమ్మెల్యేలకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఈ మేరకు అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో మీడియాకు విడుదల చేసిన వీడియోలో ఈ వివరాలు వెల్లడించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల పరిధిలో ఉన్న వివిధ పార్టీలకు చెందిన సుమారు 300 మంది మహిళా ఎమ్మెల్యేలు సదస్సుకు హాజరు కానున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమానికి తొలిరోజు సీఎం చంద్రబాబు, లోక్‌సభ స్పీకర్ హాజరవుతారని, ముగింపు రోజున గవర్నర్ హాజరుకానున్నారని ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. సదస్సుకు హాజరయ్యే ఎమ్మెల్యేలకు శ్రీవారి దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సెప్టెంబరు 18 నుంచి శాసనసభ సమావేశాలు జరుగుతాయని, ఈమేరకు ఎమ్మెల్యేలకు సమాచారం పంపించినట్టు పేర్కొన్నారు.

## సింహాచలం, అన్నవరంలో టెంపుల్ టూరిజం అభివృద్ధి చేస్తాం

**విశాఖపట్నం:** వైకాపా ప్రభుత్వ హయాంలో పర్యాటక రంగం పడకేసిందని ఏపీ మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామని, దానికి పారిశ్రామిక హోదా కూడా ఇచ్చామన్నారు. విజయవాడలో పీపీపీ విధానంలో పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. విశాఖ నగరంలోని అప్పుఘర్‌లో అభివృద్ధి చేసిన హరిత హోటల్స్‌ని ఎంపీ శ్రీభరత్, మేయర్ పీలా శ్రీనివాసరావుతో కలిసి ఆయన ప్రారంభించారు. "విశాఖపట్నంలో పెద్ద హోటల్స్ వస్తున్నాయి. ఇక్కడి పర్యాటక ప్రాంతాలను అప్‌గ్రేడ్ చేస్తాం. ఇప్పటికే విశాఖలో డబుల్ డెక్కర్ బస్ సేవలు మొదలు పెట్టాం. కడపలో గండికోటని అభివృద్ధి చేస్తాం. సింహాచలం, అన్నవరంలో టెంపుల్ టూరిజం అభివృద్ధి చేస్తాం. వైకాపా హయాంలో రుషికొండలో హరిత రిసార్టులు కూలగొట్టి రూ.400 కోట్లతో ప్యాలెస్‌లు కట్టారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు" అని దుర్గేశ్ విమర్శించారు. విశాఖ సముద్రంలో ఫ్లోటింగ్ బ్రిడ్జి నిర్మాణం ఓ అనాలోచిత నిర్ణయమని ఎంపీ శ్రీభరత్ అన్నారు. వైకాపా హయాంలో పెద్దఎత్తున ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. విశాఖలో 'యాత్రి నివాస్' ద్వారా పర్యాటకులకు మేలు జరుగుతుందన్నారు. రూ.13.5 కోట్లతో హరిత హోటల్‌ను అభివృద్ధి చేస్తామని చెప్పారు.

## ఆర్థిక ఇబ్బందులు తప్పవా...

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సాధించాల్సిన నిధులు ఇప్పటికే తెచ్చేసుకున్నారు. తొలి ఏడాదిలోనే అవసరమైన నిధులకు సమీకరణకు కేంద్ర ప్రభుత్వం సహకరించింది. అయితే రానున్న కాలంలో చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనకు వెళ్లినా అనుకున్న స్థాయిలో నిధులు వచ్చే అవకాశాలు లేవన్నది ఉన్నతాధికారుల నుంచి అందుతున్న సమాచారం. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నాయకత్వం ఫోకస్ అంతా బీహార్ పైనే ఉంది. బీహార్ లోనూ, వచ్చే ఏడాది జరగనున్న తమిళనాడుపైన ఎక్కువ దృష్టి పెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీహార్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలకు మాత్రమే ప్రయోజనం చేకూర్చేలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ కు ఇప్పట్లో ఎన్నికలు లేకపోవడంతో పాటు ఇప్పటికే చంద్రబాబు అడిగినంత మేరకు ఆర్థిక సాయం చేయడమే కాకుండా అవసరమైన రుణ సదుపాయాన్ని కూడా కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కానీ ఇప్పుడు బీజేపీకి చంద్రబాబు ప్రయారిటీ కాదన్నది రాజకీయంగా వాస్తవం. చంద్రబాబు నాయుడు కూటమిలోనే ఉన్నందున ఆయన వల్ల రాజకీయంగా ఇబ్బందులు తలెత్తవని కూడా బీజేపీ నేతలు భావిస్తున్నారు. అందుకే విశాఖ స్టీల్ ప్లాంట్ లోని 34 విభాగాల్లో ప్రయివేటీకరణకు సిద్ధమయిందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో జోరుగా వినిపిస్తున్నాయి. దీంతో పాటు పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన నిధుల విడుదలలో కూడా కేంద్ర ప్రభుత్వం ఇక పెద్దగా ఆసక్తి చూపదని చెబుతున్నారు. ఇప్పటికే చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వం సహకారం ఉంటుందని భావించి సంక్షేమ పథకాలను గ్రౌండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో లక్షల కోట్లు అప్పులు చేశారు. ఎఫ్ఆర్ఎంబీ పరిమితికి మించి అప్పులు చేశారన్న ఆరోపణలు కూడా విపక్ష వైసీపీ నేతలు చేస్తున్నారు. అదే సమయంలో ఇక ప్రతి నెలా సంక్షేమ పథకాలను అమలు చేయాలంటే చాలా ఖర్చుతో కూడుకున్న పని. ఆంధ్రప్రదేశ్ లో ఆదాయం కంటే హామీలకు అవసరమైన నిధుల అవసరం ఎక్కువ కావడంతో ఇక రానున్న కాలంలో ఆర్థిక పరమైన ఇబ్బందులు తప్పవన్న కామెంట్స్ అధికారిక వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. ఇటీవల ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో చంద్రబాబు సమావేశమయినప్పటికీ ఆశించిన స్పందన లేదని అంటున్నారు. మొత్తం మీద చంద్రబాబు నాయుడుకు రానున్న కాలం ఖజానాను నింపడం, వెల్ఫేర్ స్కీమ్స్ ను కొనసాగించడం కత్తిమీద సాము వంటిదేనన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143



## కుప్పంలో స్త్రీ శక్తి బస్సులో ప్రయాణించిన సీఎం చంద్రబాబు

### మహిళలు, రైతులతో కలిసి బస్సులో ప్రయాణించిన సీఎం.


**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 30:**



కుప్పం బ్రాంచ్ కెనాల్ వరకు మహిళలు, రైతులతో సంభాషిస్తూ బస్సులో సీఎం ప్రయాణం.స్త్రీ శక్తి పేరుతో అందిస్తున్న ఉచిత బస్సు సదుపాయం ఎలా ఉందని మహిళలను అడిగి తెలుసుకున్న చంద్రబాబు. తాము ఎక్కడికి వెళ్లినా ఇబ్బంది లేకుండా... ఫ్రీ బస్సులో వెళ్తున్నామని చెప్పిన మహిళలు.చక్కటి సదుపాయాన్ని కల్పించారని.. తమకు డబ్బులు ఆదా అవుతున్నాయని సీఎంతో చెప్పిన మహిళలు. హంద్రీ-నీవా ద్వారా కృష్ణా నీళ్లు తొలిసారి కుప్పానికి వచ్చాయి.. కాల్వల్లో నీళ్లు చూశారా..? చెరువులు నిండాయా అంటూ చంద్రబాబు ఆరా తొలిసారి కుప్పా నికి కృష్ణమ్మ వచ్చిందని... చాలా సంతోషంగా ఉందని చెప్పిన రైతులు, మహిళలు.

## కుప్పంలో ఆవిష్కృతమైన చరిత్రాత్మక ఘట్టం..

### కృష్ణా జలాలకు జల హారతినిచ్చి స్వాగతం పలికిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు,







**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 30:**

చిత్తూరు జిల్లా, కుప్పంలో చరిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. కరువు భూతాన్ని తరిమేసేందుకు మొక్కవోని సంకల్పంతో శ్రీశైలం నుంచి తరలించిన కృష్ణా జలాలకు కుప్పంలోని హంద్రీ-నీవా ఉప కాలువ వద్ద శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు, చిత్తూరు పార్ల మెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు స్వాగతం పలికి, జలహారతినిచ్చారు. కృష్ణా జలాలకు హారతి ఇవ్వడానికి ముందు వారు కాలువ ఒడ్డున పైలాన్ ప్రారంభించారు. కృష్ణా జలాలు ప్రవహించే కాలువ ఒడ్డుకు కుప్పం ప్రజలు క్యూకట్టారు. ఏపీ సీఎం చంద్రబాబు అపర భగీరథుడు అంటూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్,తుడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, పలమనేరు నియో జకవర్గం ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, టీటీడీ బోర్డు మెంబర్ వైద్యం శాంతరం, రాజకుమార్, ము న్సిపల్ చైర్మన్ సెల్వరాజ్,రెస్కో చైర్మన్ ప్రతాప్, జిమ్ దాము, ఏఎంసీ చైర్మన్ రాజు, జాకీర్ అహ్మద్, సత్యేంద్ర శేఖర్, ప్రేమ్ కుమార్, వెంకటేష్, బిజెపి నాయకులు తులసి నాథ్, జనసేన నాయకులు నరేష్, టిడిపి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లా వైద్యాధికారి

## డాక్టర్ సుధారాణి ఆకస్మిక తనిఖీ

### గుడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రత, సేవలపై దృష్టి



**గుడిపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 30:**

చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.టి. సుధారాణి శనివారం కుప్పం నియోజకవర్గంలోని గుడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బందితో మాట్లాడిన ఆమె, ఆసుపత్రి సేవలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రి పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, రోగులకు స్నేహపూర్వక వాతావరణంలో వైద్య సేవలు అందించాలని ఆమె సూచించారు. రోగుల రికార్డులను సమయానికి నమోదు చేసి, ఓపీ సెన్సస్‌ను క్రమం తప్పకుండా అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, క్షేత్రస్థాయి సిబ్బందిపై ఎప్పటికప్పుడు మానిటరింగ్ కొనసాగించాలని, ఆరోగ్యశాఖ అందిస్తున్న అన్ని రకాల అప్లికేషన్లలో సమాచారాన్ని 100 శాతం అప్‌లోడ్ చేసి పూర్తి చేయాలని డాక్టర్ సుధారాణి స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో డివిజనల్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ, స్థానిక వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల సారధి చంద్రబాబు

**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 30:**



అన్నమయ్యజిల్లా పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, దేశంలోనే సంక్షేమ పథకాల సారధిగా ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు నిలిచారని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. పట్టణం లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో "శ్రీ శక్తి" విజయోత్సవ సభ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఆయనకు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాల్లో ఎన్టీఆర్ భరోసా, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, రైతులకు అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం,ఐదు పథకాలు అమలు చేసి రాష్ట్రంలో సంచలనం సృష్టించారని అన్నారు. శ్రీశక్తి పథకంతో వివిధ రకాల ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రంలో మహిళలు ఎక్కడికైనా ప్రయాణం చేసే వెసులుబాటు కల్పించి మహిళలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామ్మూర్తి రెడ్డప్ప రెడ్డి, పోలిశెట్టి సురేంద్ర పసుపులేటి లక్ష్మీకర వసంతల రాజా ఏఎంసి డైరెక్టర్ కిషోర్ నాయుడు,నల్లారి, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ స్థలంలో దళితులు నివసించరాదు అంటూ

# దళితులను భయభ్రాంతులకు గురిచేస్తున్న అగ్రవర్ణాలు

### 20 సంవత్సరాలుగా ఇక్కడే పూరి గుడిసెలో ఉన్నాం మాకు రక్షణ కల్పించండి..





**ఎస్ ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 30:**

ఎస్ఆర్‌పురం మండలం ఎస్ఆర్‌పురం భారతం మిట్ట పరిధిలో అటవీ ప్రాంతంలో 20 సంవత్సరాలుగా పూరి గుడిసెలో తల్లిదండ్రులు లేని పిల్లలు నలుగురుని పెట్టుకుని ఎండకు చెట్టు నీడలో వర్షానికి పూరిగుడిసెలో తడుస్తూ జీవనాన్ని సాగిస్తున్నాము ఆ నలుగురు పిల్లలకు తల్లిదండ్రులు లేకపోవడంతో అవ్వగా ఆలనా పాలనా చూసుకుంటున్నాను మా జీవన దుస్థితిని చూసి మీడియా ద్వారా మీడియా సోదరులు అప్పుడప్పుడు నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగింది. ఈ సంఘటన తెలుసుకున్న గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ జన్మదిన పురస్కరించుకొని విద్యార్థుల చదువు కోసం ఒక లక్ష రూపాయలు చెక్కును ఇవ్వడం జరిగింది. అలాగే కొంతమంది దాతలు విద్యార్థులకు వారికి తోచిన సహాయాన్ని చేస్తున్నారు. దీన్ని చూసి చుట్టుపక్కల అగ్రవర్ణ కులస్తులు ఓర్వలేక ఇక్కడ నుంచి మీరు ఈ స్థలాన్ని ఖాళీ చేయాలి, లేకుంటే మీ అంతు చూస్తామని రాత్రి వేళలో మా ఇంటి పైకి వచ్చి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు, అంటూ బోరున విలపించారు. పోలీసులకు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకునే వారు కరువయ్యారు, మాకు ఈ స్థలం లేకపోతే ఆత్మహత్య శరణ్యం అని వాపోయారు, ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి దళిత పేదలకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## లక్ష్మణ రాజు (పతి రాజు) జన్మదిన వేడుకలు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 30:**

చౌడేపల్లి మండలంలోనీ తెలుగుదేశం పార్టీ నాయకులు లక్ష్మణ రాజుపతిరాజు జన్మదిన సందర్భంగా అభిమానులు తెలుగుదేశం పార్టీ నాయకులు స్థానిక బస్టాండ్‌లో వేడుకగా నిర్వహించారు. బానసంచ పేల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కేక్ కటింగ్ చేసి అందరికీ పంచి పెట్టారు ఈ సందర్భంగా సింగల్ విండో అధ్యక్షులు హరి రాయల్ మాట్లాడుతూ మంచితనానికి మారుపేరుగా ఉన్న పతి రాజుకు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకొనే భాగ్యం దేవుడు ప్రసాదించాలని ఆయన కోరుకున్నట్టు వివరించారు.చౌడేపల్లి బస్టాండ్‌లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బోయకొండ శివన్న, కార్తీక్, నారాయణరాజు, అప్పినపల్లి రామకృష్ణ, సాగర్, నాగభూషణం, గణేష్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

### స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 30:**

మండలంలోని పందిళ్ళపల్లి పంచాయతీ బాలసముద్రంలో శనివారం పౌరహక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ పార్వతి అధ్యక్షతన జరిగిన, ఈ కార్యక్రమంలో పలు అంశాలను తెలియజేశారు అంటరానితనం ఉండరాదని గ్రామంలో అందరూ కలిసిమెలిసి ఉండాలని ఈ సందర్భంగా తాసిల్దార్ పార్వతి అన్నారు. దేవాలయాల్లోకి అందరూ సమానంగా వెళ్లాలి అని దళితుల పట్ల ఎవరైనా దురుసుగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నేత మాదిరాజు ప్రదీప్ రాజు పంచాయతీలోని పెద్దలు పాల్గొన్నారు. అలాగే నూతన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ నూతన స్మార్ట్ రేషన్ కార్డులపంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా పందిల్లపల్లి పంచాయితీ బాలసముద్రం లో తెలుగుదేశం పార్టీ యువ నేత మాది రాజు ప్రదీప్ రాజు తహసిల్దార్ పార్వతిలు పంపిణీ ప్రారంభించారు.అనంతరం వారు ప్రసంగిస్తూ కూటమి ప్రభుత్వం ప్రచారం చేయక పాలన అందిస్తుందన్నా రు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలన్న ఉద్దేశం తో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరిగిందన్నారు. అర్హులందరికీ రేషన్ కార్డులు అందుతాయి అన్నారు. అదే విధంగా మండలంలోని చౌక దుకాణాల పరిధిలోగల కార్డుదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, ఆయా గ్రామాలకు చెందిన చౌక దుకాణం డీలర్లు పాల్గొన్నారు.

## పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్న మహిళా మృతి

**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 30:**



పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్న మహిళ మృతి చెందిన సంఘటన శనివారం చౌడేపల్లి మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై నాగేశ్వ రరావు కథ మేరకు మండలంలోని పంచా యతీ కేంద్రం పెద్ద ఎల్లకుంటకు చెందిన లీలావతి అలియాస్ నాగమణి 40 ఈనెల 29న గ్రామానికి సమీపంలోని ఓ పాడుపడ్డ దేవాలయం వద్ద పెట్రోల్ పోసుకొని నిప్పంటిం చుకుంది, కుటుంబ సభ్యులు ఆమెను మదనపల్లి ఆ తర్వాత తిరుపతి రుయాకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న లీలావతి అలియాస్ నాగమణి మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీ కరించారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగేశ్వరరావు వివరించారు.

## వినాయక చవితి ఉత్సవాల్లో

## చిన్నారుల నాట్యాన్ని ఆసక్తిగా తిలకించిన బొజ్జల బృందమ్మ






**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 30:**

శ్రీకాళహస్తి పట్టణం నందు వినాయక చవితి సందర్భంగా గాంధీ వీధిలో వెలసి ఉన్న జ్ఞాన సిద్ధి వినాయక స్వామి ఉత్సవాల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్ ఆధ్వర్యంలో మూడవరోజు శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ ముఖ్య అతిథిగా విచ్చేయడం జరిగింది. ఆలయ కమిటీ నిర్వాహకులు దగ్గరుండి సాదరంగా ఆహ్వానం పలుకుతూ వినాయక స్వామి గుడిలో పూజలు నిర్వహించి అనంతరం చిన్నారుల భరతనాట్యం మరియు కూచిపూడిని ఆసక్తిగా తిలకించి చిన్నారులను సన్మానించి వారికి షీల్డులను ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాల్లో భాగంగా ప్రతి సంవత్సరం మొట్టమొదటిసారిగా వస్తున్నటువంటి పండుగ వినాయక చవితి ఈ వినాయక చవితి సందర్భంగా అశ్లీలమైనటువంటి నృత్యాలకు ఆస్కారం లేకుండా చిన్న పిల్లలకు మన సంస్కృతి సాంప్రదాయాల గురించి తెలియజేస్తూ వాటిని ప్రోత్సహిస్తూ శనివారం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను అని అన్నారు. అదే విధంగా చిన్నారుల నృత్యాలు నాకు ఎంతో ఎంతగానో నా మనసును ఆకట్టుకుంది అని, దైవ భక్తి అనేది చిన్నతనం నుంచి పెంపొందించుకోవాలని అదేవిధంగా తల్లిదండ్రులను, గురువులను కూడా గౌరవిస్తూ ఇటు కలలను అదేవిధంగా మరొక వైపు చదువులపై దృష్టి పెట్టి ప్రతి ఒక్కరూ ఉన్నతమైనటువంటి చదువులను అభ్యసించాలని తద్వారా తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని, మెరుగైన సమాజం వైపు నడవాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వహికులు మధు, కిషోర్, కుప్పయ్య, వరదరాజులు, జయసారధి, మహేష్, వివేక్, ఎంపీ సీను, రాకేష్, నవీన్, శరవణ, బాబు నాయుడు, కిషోర్, తదితర నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రశాంత వాతావరణంలో నిమజ్జన వేడుకలను నిర్వహించుకోవాలి

## టూ టౌన్ సీఐ నాగార్జున రెడ్డి

**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 30:**



శ్రీకాళహస్తి వినాయక నిమజ్జన వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని శ్రీకాళహస్తి టూ టౌన్ సీఐ నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం ఆయన వినాయక కమిటీ నిర్వాహకులకు పలుసూచనలు చేశారు. గణపతి మండపాలకు విద్యుత్ తీగలను ఎవరూ అనవసరంగా ముట్టుకోకుండా చూసుకోవాలన్నారు. కవర్ లేని హాలోజన్, లాంపులను వాడవదన్నారు. రాత్రి సమయంలో ముగ్గురు వాలంటీర్లు మండపంలో నిద్రించాలన్నారు. ఇక మండలపాల వద్ద పందులు, కుక్కలు రాకుండా స్టేజీ కిందఖాళీ స్థలంలో చెక్కతో మూసి ఉంచాలన్నారు. ఇక మండపాల వద్ద అగ్ని ప్రమాదాలకు కారణమయ్యే బాణాసంచ తదితర వస్తువులను ఉంచరాదని తెలిపారు. మండపాల వద్ద జరిగే కార్యక్రమాలు రోడ్డుపైకి రాకుండా నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాత్రి సమయంలో మండపాలను మూసే సమయంలో నూనె దీపం విషయంలో జాగ్రత్తలు చేపట్టాలన్నారు. లేనిపక్షంలో అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని చెప్పారు. వినాయక మండపాల వద్ద కొత్త వస్తువులు, బ్యాగులు, బ్రీఫ్‌కేసులు, బొమ్మల వస్తువలపై నిఘా ఉంచాలన్నారు. అందులో పేలుడు పదార్థాలు ఉండే అవకాశం ఉందని చెప్పారు. ప్రతి రోజు మండపాలను కమిటీ సభ్యులు సోదా చేసి ఏదైనా అనుమానిత వస్తువులు ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. భక్తులు తమ వెంట తెచ్చే లగేజీ, బ్యాగులను మండపాల వద్ద అనుమతించకూడదన్నారు. ఇక మండపాల వద్ద వాహనాలు పార్కింగ్ చేయకుండా చూసుకోవాల్సిన బాద్యత నిర్వాహకులపై ఉందన్నారు. ఆదివారం నిర్వహించే నిమజ్జన వేడుక లను డీజేలు టపాసులు బాణా సంచాలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకుని శాంతి భద్రతల సీసీ కెమెరాల పరిరక్షణల నడుమ ప్రశాంత వాతావరణంలో పూర్తిచేయాలని సీఐ నాగార్జునరెడ్డి సూచించారు.

## ఎం.టెక్ ఎం.బి.ఏ ద్వితీయ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో

### విజయదుంధుభి మ్రోగించిన కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ (అటానమస్) విద్యార్థులు



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 30:**
కుప్పం ఇంజనీరింగ్ కళాశాల( అటానమస్) జులై నెలలోలో నిర్వహించిన ప్రథమ సంవత్సరం ఎం.టెక్ ఎం.బీ.ఏ ద్వితీయ సెమిస్టర్ పరీక్ష ఫలితాలను బిసీఎం విద్యాసంస్థల చైర్మన్ డా బి.సి నాగరాజ్, వైస్ -చైర్మన్ డా. ఎన్.సునీల్ రాజ్, జవహర్ లాల్‌నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం అనంతపురము, ఎగ్జామినేషన్స్ పరిశీలకులు ప్రొఫెసర్ డా".వి.బి.చిత్ర , ప్రిన్సిపాల్ డా"ఎస్.సుధాకరబాబు, వైస్-ప్రిన్సిపాల్ డా". ఎస్.భాస్కరన్ , కళాశాల కంట్రోలర్ అఫ్ ఎక్సమినేషన్స్ ఎం. సోమసుందరంలు కలసి సంయుక్తంగా శనివారం నాడు విడుదల చేసారు. ఈ సందర్భంగా బిసిఎన్ విద్యసంస్థల అధినేత డా బి.సి నాగరాజ్ మాట్లాడుతూ ఎం.టెక్ ఎం.బీ.ఏ ద్వితీయ సెమి స్టర్ పరీక్ష ఫలితాలలో విద్యార్థులుఉత్తమ ప్రతిభ కనబరచి నందుకు సంతోషం వ్యక్త పరిచారు. ఈ విజయాన్ని కొనసాగిస్తూ, కళాశాలలోని వనరులను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తుకు ప్రణాళికలు వేసు కోవాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. ఎం.టెక్ ద్వితీయ సెమిస్టర్ పరీక్షా ఫలితాలను పరిశీలిస్తే కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఎం.ఏకాంబరం,89.19% మార్కులతో ప్రథమ స్థానంలోను, పవర్ ఎలక్ట్రానిక్స్ విభాగానికి చెందిన పి.దయాసాగర్, 88.78% మార్కులతో ద్వితీయ స్థానం లోను ,అదే విభాగానికి చెందిన పఠాన్ గౌసల్ అజాం, 86.89% మార్కులతో తృతీయ స్టానం లోను ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా ఎం.బీ.ఏ ద్వితీయ సెమిస్టర్ పరీక్షా ఫలితాలను పరిశీలిస్తే ఎస్.సౌమ్య శ్రీ,87.13% మార్కులతో ప్రథమ స్థానంలోను, బి.ఎల్.నాగలక్ష్మి, 87% మార్కులతో ద్వితీయ స్థానంలోను, వి. హర్షిత, 83.25% మార్కులతో తృతీయ స్టానం లోను,అత్యధిక శాతం విద్యార్థులు డిస్టెంక్షన్, ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. ఈ విజయానికి కారణమయిన విద్యార్థులను, అధ్యాపకులను బి.సీ.ఎన్ విద్యాసంస్థల చైర్మన్ డా .బి.సి.నాగరాజ్ , కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ వైస్ -చైర్మన్ డా.ఎన్.సునీల్ రాజ్, సెక్రటరీ ఎన్.సాగర్ రాజ్, విభాగాధిపతులు అభినందించారు.

## కుప్పం నుండి పరమసముద్రం వరకు

# బైక్ పై వెళ్లిన మంత్రి రామానాయుడు



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 30:**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జల హారతి కార్యక్రమానికి హాజరుకావడానికికుప్పం నుండి బయలుదేరి పరమసముద్రం చేరుకున్నారు. ఈ ప్రయాణంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, కెపిఎం డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు బైక్‌పై ప్రయాణించడం స్థానికంగా విశేష ఆకర్షణగా మారింది. ఉదయం నుంచే కుప్పం పట్టణంలో జలహారతి ఉత్సాహం నెలకొంది. మార్గమధ్యంలోని పల్లెలు, పట్టణాలు, ప్రధాన కూడళ్లలో పెద్ద సంఖ్యలో ప్రజలు, యువత, మహిళలు చేరుకొని మంత్రులను ఘనంగా ఆహ్వానించారు. బైక్ ర్యాలీ సాగినంత కాలం "చంద్రబాబు జై", "జలమే జీవం" అంటూ నినాదాలు గగనవీధులు మోగించాయి. పూల వర్షం కురిపిస్తూ స్థానికులు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ నీరు ప్రతి మనిషి జీవనాధారం. భవిష్యత్ తరాల కోసం నీటి వనరులను సంరక్షించుకోవాలి. జలహారతి ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించడమే మా ప్రధాన ఉద్దేశం అని అన్నారు. కేపీఎం డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ "కుప్పం పరిసరాల్లో అభివృద్ధి పనులకు సీఎం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. జలహారతి వంటి కార్యక్రమాలు కుప్పం ప్రజలకు గర్వకారణం" అని పేర్కొన్నారు. పరమసముద్రం వద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జలహారతి నిర్వహించగా, రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన ప్రజలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెరుమాళ్ళపల్లి రైస్ కార్డు పంపిణీ



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 30:**
వెదురుకుప్పం మండలం పేరుమళ్ళపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డా.వి.ఎం. థామస్ ఆదేశాల మేరకు రైస్ కార్డులను పంపిణీ చేసిన వెదురుకుప్పం టిడిపి ఇన్చార్జ్ మాజీ ఎంపీటీసీ మోహన మురళి ఈ కార్యక్రమంలో సర్పంచ్ శశికళ ఆనంద రెడ్డి, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు బోడిరెడ్డి. రామకృష్ణారెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు దామోదర్ రెడ్డి, వీఆర్వో నరసింహారెడ్డి, రఘునాథరెడ్డి, డీలర్ మధుసూదన్ రెడ్డి, చంగలపందు రెడ్డి,తిరుమలరెడ్డి, వెంకటేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదారులకు

# అందించిన టిడిపి నాయకులు



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 30:**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్ సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకతతో రేషన్ కార్డు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందించడానికి తీసుకొన్న మంచి నిర్ణయంలో భాగంగా ప్రతిష్టాత్మకంగా వెదురుకుప్పం మండలం, దేవరగుడి పల్లె పంచాయతీలో స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందచేత కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లోకనాథ రెడ్డి, టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శి ఎన్ ముని చంద్రారెడ్డి, మండల తహసిల్దార్, సర్పంచ్ ఆశీర్వాదం, క్లస్టర్ ఇంచార్జి కోనేరు చెంగల రాయ రెడ్డి, మోహన్ మురళి, మండల ఎస్.సెల్ అధ్యక్షులు వర ప్రసాద్, గ్రామ కమిటి పాల్గొన్నారు. ఇనాంకొత్తూరు పంచాయతీ ఆయన వారిపల్లెలో స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదారుల కు అందచేసిన టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శి ఎన్ ముని చంద్రా రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి కోనేరు చెంగల రాయ రెడ్డి, మాజీ సర్పంచ్ పి.డిల్లీ రెడ్డి, గ్రామ కమిటి అధ్యక్షులు పి.ధర్మా రెడ్డి, రేషన్ డీలర్ డి. సాయి లక్ష్మీ, కొమరగుంట సచివాలయం మహిళా పోలీసు ఆఫ్రీన్, రేషన్ కార్డు లబ్ధి దారులు పాల్గొన్నారు. రాజాజీ, నాయకులు మహేష్, క్రాంతి కుమార్ రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## తెలుగు భాషా ఉత్సవాలలో వీకోట కవులకు సన్మానం



**వి.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్ ,ఆగస్టు 30:**
గిడుగు రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా ఈనెల 29,30,31.తేదీలలో తెలుగు భాషా ఉత్సవాలు-2025.నెల్లూరు పట్టణం టౌన్ హాలులో జరిగినవి. ఆంధ్రప్రదేశ్ సృజనాత్మకత, ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం, సేవ, ఇతర ప్రముఖ సంస్థల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మన వి.కోటకు చెందిన కవులు, రచయితలు,విశ్రాంత తెలుగు ఉపాధ్యాయ దంపతులు డాక్టర్ కొఠారి వెంకటరత్నం, డాక్టర్ జి.శాంతకుమారిలు హాజరై తమ కవితలను 30న వినిపించారు. పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ మాజీ వేంక టేశ్వర యూనివర్సిటీ ఉప కులపతి, ఆచార్య చంద్రశేఖర్, ఆచార్య శిఖామణి, డాక్టర్ కొణిదల శోభ, డాక్టర్ కంచెర్ల సుబ్బానాయుడు గార్ల చేతుల మీదుగా సన్మానం, మెమెంటో, ప్రశంసా పత్రం అందుకున్నారు. దేశ విదేశాలనుండి మన తెలుగు ప్రముఖులు ఎందరో పాల్గొన్న తెలుగు భాషా పండుగలో వివిధ సాహితీ ప్రక్రియలలో సభలు సమావేశాలు అలరించాయి.

## సంతవేలూరు ఎస్‌టి కాలనీలో

# పౌర హక్కులపై అవగాహన.




**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 30:**
తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని వరదయ్యపాలెం మండలం, సంతవేలూరు ఎస్ టి కాలనీ ఎంపీపీ పాఠశాల ఆవరణలో పౌరహక్కులపై సర్పంచ్ నందయ్య, ఆర్ఐ నల్లయ్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్ ఎస్టీ ప్రజలకు ఉన్న హక్కులు, భాద్యతలు పట్ల అవగాహనతో పాటుగా, వారికున్న సమస్యలు తెలుసుకోవడం, వాటిని పరిష్కరించడం కోసం ఈ సమావేశం జిల్లా కలెక్టర్ ప్రత్యేక ఆదేశాలతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆధార్ కార్డు,రేషన్ కార్డు, ఎస్ టి కాలనీలోని, పారిశుద్ధ్యం, రోడ్లు దుస్థితి, తల్లికి వందనంలో తల్లి పేరు-బిడ్డ పేరు ఒకటే రావడం పట్ల పథకం అందలేదని, ఇంటి స్థలాలు, ఇంటి పట్టాలు, స్మశానం కొరకు, పలువురు వివిధ సమస్యలను సమావేశం ద్రుష్టికి తీసుకొచ్చారు.వీటన్నిటిని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కొఱకు కృషి చేస్తామని ఆర్ఐ నల్లయ్య తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ సాయిబాబు మాట్లాడుతూ ఏదైనా అనుమానస్పద విషయాలు ఉంటే పోలీస్ శాఖా వారికి తెలియజేయాలని సూచించారు. ప్రతి మహిళ ఆర్థికంగా బలోపేతం కావడానికి నిర్థిష్టమైన ప్రణాళికతో ముందుకెళ్లాలని ఏపీఎం సీతారం సూచించారు. బాల్య వివాహాలను అరికట్టడం కొఱకు, అంగన్వాడీ, ఆరోగ్యశాఖాకు సంబందించిన విషయాలు ప్రజలు ద్రుష్టికితీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ మోహన్, పీసీ కిరణ్, డీలర్ సునీత, సీసీ హనుమంత్ సంఘమిత్ర గోవర్ధన్, విఆర్ఏ. ఆనందయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

# డీఎస్పీ చేతుల మీదుగా అన్నదానం కార్యక్రమం



**రేణిగుంట,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 30 :**
రేణిగుంట జి.ఎం స్టేట్‌లో శ్రీ అభయ వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న వినాయక చవితి మహోత్సవాలలో భాగంగా నాలుగవ రోజు శనివారం మధ్యాహ్నం అభయ వినాయక అసోసియేషన్, బీడీ బాలాజీ సంయుక్త ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. డిఎస్పి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి డీఎస్పీకి ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో వన్నె కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చిన్నారెడ్డి, భాస్కర్ యాదవ్, కొరియర్ రవి, కన్నా రెడ్డి, పుమణి, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ సుమంత్, శ్రీ అభయ వినాయక అసోసియేషన్ సభ్యులు లక్ష్మణ్, జూలియన్ రాజు,సుమన్, పవన్, కళ్యాణ్ ప్రభు, ధనుంజయ, వినోద్, నితిన్, దినేష్, సుబ్బు, హేమాద్రి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## సంచార, అర్థసంచార జాతుల విముక్త దినోత్సవంలో డాక్టర్ చంద్రప్ప



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 30:**
శ్రీకాళహస్తి భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ శాఖ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఆగస్టు 30న శనివారం విజయవాడలోని ది వెన్యూ ఫంక్షన్ హాల్ ఆవరణలో స్ఫూర్తి పేరిట సంచార, అర్థసంచార జాతుల విముక్త దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి బీజేపీ తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు, సమన్వయ కమిటీ సభ్యులు డాక్టర్ చంద్రప్ప హాజరయ్యారు. ఓబీసీ జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్, బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, ఆంధ్రప్రదేశ్ ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు రొంగలి గోపి శ్రీనివాస్ నాయకత్వాన నిర్వహించిన ఈ సభలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంచార, అర్థసంచార జాతుల చరిత్రాత్మక పోరాటం, బ్రిటిష్ ప్రభుత్వం విధించిన క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్ వల్ల ఎదుర్కొన్న అన్యాయాలు, స్వాతంత్ర్యం అనంతరం జరిగిన మార్పులు, ఇప్పటికీ ఉన్న సమస్యలు ఈ సభలో విస్తృతంగా చర్చించబడ్డాయి. ఈ వర్గాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

# సంపాదకీయం

# ప్రథమ స్వాతంత్ర్య చారిత్రక నేపథ్యం

ఆధునిక భారతదేశ చరిత్రలో బ్రిటిష్ వలస పాలన, విధానాలకు వ్యతిరేకంగా జరిగిన గొప్ప చారిత్రక సంఘటనే '1857 సిపాయిల తిరుగుబాటు'. బ్రిటిషు ఈస్ట్ ఇండియా కంపెనీ... బెంగాలు నవాబు, ఆయన ఫ్రెంచి మిత్రుల కూటమికి 1757 జూన్ 23న ప్లాసీ నిర్ణయాత్మక యుద్ధం జరగగా, తర్వాత వందేళ్లకు ఈ తిరుగు బాటు చోటు చేసుకుంది. దీనినే 'ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం', 'సిపాయిల పితూరి', 'విప్లవోద్యమం'గా చరిత్రకారులు అభివర్ణించారు. వీరసావర్కర్ తాను రచించిన గ్రంథం ఇండియన్ వార్ ఆఫ్ ఇండిపెండెన్స్ లో సిపాయిల తిరుగుబాటు ప్రథమ స్వాతంత్ర్య సమరమని పేర్కొనడం జరిగింది. 1857 మే 10 న మీరట్‌లో సిపాయిలతో మొదలైన తిరుగుబాటు, మే 11న సిపాయిలు ఢిల్లీ చేరుకొని చివరి మొగలు చక్రవర్తి బహదూర్ షా నివాసమైన ఎర్రకోటని ఆక్రమించడం, ఈ క్రమంలో తిరుగుబాటు దారుల ప్రధాన సైన్యానికి, బ్రిటిష్ వారికీ ఢిల్లీకి దగ్గరలోని బద్-కీ-సరై లో జరిగిన యుద్ధంలో బ్రిటిష్ సైనికులు మొదట తిరుగుబాటు దారులను ఢిల్లీకి పారద్రోలి తరువాత ఢిల్లీని ఆక్రమించారు. "ఢిల్లీ ఆక్రమణ జూలై 1న ప్రారంభమై ఆగస్టు 31 న పూర్తయింది". తిరుగు బాటుకు ముఖ్య కారణ నేపథ్యాన్ని పరిశీలిస్తే...1856 డిసెంబరులో బ్రిటిష్ పాలకులు రాయల్ ఎన్ఫీల్డ్ (పి/53 లీ ఏన్ఫిల్డ్ రైఫిల్ 557 కాలిబర్) తుపాకీని ప్రవేశ పెట్టారు. దానికి వాడే తూటాల చివరి భాగాన్ని నోటితో కొరికి ఉపయోగించాల్సి ఉండేది. ఈ తుటాల చివర ఆవు పంది కొవ్వు పూసినట్లు వదంతులు వ్యాపించాయి. ఆవు హిందువులకు పవిత్రం, పంది ముస్లింలకు నిషేధం. కాబట్టి తూటాలను కొరకడాన్ని భారతీయ సిపాయిలు నిరాకరించారు. ఈ కొత్తరకం తుపాకులు ఇంగ్లండ్ లో ఆయుధ ఫ్యాక్టరీలో తయారయ్యేవి. ఇది హిందూ, ముస్లిం సైనికులను క్రైస్తవులుగా మార్చడానికి పన్నిన కుట్రగా భావించిన సిపాయిలు తిరుగుబాటుకు పూనుకున్నారు. అయితే బ్రిటీష్ వారు ఆ తూటాలను మార్చామనీ, కొవ్వులను తేనె పట్టునుండి లేదా నూనె గింజల నుండి సొంతంగా తయారు చేసుకోవటాన్ని ప్రోత్సహించామని చెప్పినప్పటికీ అవి సిపాయిలకు నమ్మకాన్ని కలిగించలేక పోయాయి. 1857 మార్చినెలలో 34వ దేశీయ పదాతి దళానికి చెందిన మంగళ్ పాండే అనే సైనికుడు బ్రిటిష్ సార్జంట్ మీద దాడిచేసి ఆయన సహాయకుని గాయ పరచాడు. జనరల్ హెన్రీ మంగళ్ పాండేను మతపిచ్చి పట్టినవాడిగా భావించి, మంగళ్ పాండేను బంధించమని జమేదార్ని ఆజ్ఞాపించటం, జమేదార్, హెన్రీ ఆజ్ఞను తిరస్కరించటంతో తిరుగుబాటు ప్రారంభానికి అంకురార్పణ జరిగింది. బ్రిటీష్ వారు మంగళ్ పాండేను, జమేదారును ఏప్రిల్ 8న ఉరితీసి, దళం మొత్తాన్నీ విధులనుండి బహిష్కరించారు. మే 10న 11వ, 20వ అశ్వదళం సమావేశమై అధికారులను ధిక్కరించి 3వ పటాలాన్ని విడిపించారు. మే 11న ఇతర భారతీయులతో కలసి సిపాయిలు ఢిల్లీ చేరుకొని చివరి మొగలు చక్రవర్తి బహదూర్ షా నివాసమైన ఎర్రకోటని ఆక్రమించి చక్రవర్తిని ఢిల్లీసుల్తాన్ గా తిరిగి అధికారాన్ని స్వీకరించాల్సిందిగా వత్తిడి చేసారు. బహదూర్ షా తొలుత అంగీకరించక పోయినా, తరువాత ఒప్పుకొని తిరుగు బాటుకు నాయకత్వాన్ని వహించాడు. 1857 మే 10న మీరట్లోని బెంగాల్ అశ్విక దళంలో కొందరు సైనికులు ఢిల్లీ వైపు రావడంతో ప్రారంభమైన తిరుగుబాటు, వేగంగా ఉత్తర భారతం మొత్తానికి నిస్తరించింది. మీరట్, ఝాన్సీ, కాన్పూర్, లక్నోలు తిరుగుబాటు తలెత్తిన ముఖ్య ప్రాంతాలు. బ్రిటిష్ వారు మొదట వేగంగా స్పందించనప్పటకీ, తరువాత తీవ్రమైన బల ప్రయోగంతో తిరుగు బాటుని అణచి వేసేందుకు యత్నించారు. వారు క్రిమియన్ యుద్ధంలో పాల్గొన్న పటాలాలనీ, చైనా వెళ్ళేందుకు బయలు దేరిన ఐరోపా పటాలాలని తిరుగు బాటును అణచి వేసేందుకు వినియోగించారు. తిరుగుబాటు దారుల ప్రధాన సైన్యానికి, బ్రిటిష్ వారికీ ఢిల్లీకి దగ్గరలోని బద్-కీ-సరైలో యుద్ధం జరిగింది. ఈ యుద్ధంలో బ్రిటిష్ సైనికులు మొదట తిరుగుబాటు దారులను ఢిల్లీకి పారద్రోలి తరువాత ఢిల్లీని ఆక్రమించారు. "ఢిల్లీ ఆక్రమణ జూలై 1న ప్రారంభమై ఆగస్టు 31 న పూర్తయింది". ఒకవారం పాటు అడుగడుగునా వీధిపోరాటం జరిగింది. అయితే తిరుగుబాటు దారుల మీద బ్రిటీష్ వారు విజయం సాధించి నగరాన్ని తిరిగి ఆక్రమించారు.1857 మే 10న మీరట్‌లో సిపాయిలతో మొదలైన తిరుగుబాటు, ఉత్తర గంగా మైదానంలోను, మధ్య భారతంలోనూ పౌర తిరుగుబాటుగా మారి. తూర్పు భారతదేశంలో కూడా తిరుగుబాటు విస్తరించి, ఆయా ప్రాంతాల్లో బ్రిటిషు వారి అధికారాన్ని పెద్ద ఎత్తున సవాలు చేసి,1858 జూన్ 20 న తిరుగుబాటు దార్లను ఓడించడంతో పూర్తయింది. అలా ఉత్తర, మధ్య భారతదేశంలో బ్రిటిషు ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య యుద్ధం వైఫల్యంతో ముగిసింది.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh.
Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143